# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కందుకూరు

## సంగ్రహణాత్మక మదింపు –2 (2014-15)

## 6వ తరగతి – తెలుగు

విద్యార్థి పేరు :---------------------- సమయం : 2½

క్రమసంఖ్య :------------- మార్కులు :100

| విద్యా ప్రమాణాలు | వినడం ఆలోచించి మాట్లాడడం | ధారళంగా చదవడం అర్థం చేసుకోవడం | స్వీయ రచన | సృజనాత్మకత | పదజాలం | ప్రశంస | భాషాంశాలు | మొత్తం |
|---|---|---|---|---|---|---|---|---|
| ప్రశ్నల సంఖ్య | I మౌఖికం | II | III | IV | V | మౌఖికం | VI | |
| కేటాయించిన మార్కులు | 05 | 20 | 30 | 20 | 10 | 05 | 10 | 100 |
| పొందిన మార్కులు | | | | | | | | |
| గ్రేడు | | | | | | | | |

I. మౌఖిక పరీక్ష – 10 మార్కులు

అ) వినడం మాట్లాడడం – 5 మార్కులు

ఆ) ప్రశంస – 5 మార్కులు

రాత పరీక్ష– 90 మార్కులు

II. చదవడం–రాయడం (20 మార్కులు)

అ) క్రింది పేరాను చదివి ప్రశ్నలకు జవాబులు రాయండి. 5×2=10 మా.

ఒక రోజు అంతర్జాతీయ స్థాయి ప్రపంచ కప్ క్రికెట్ టోర్నమెంట్ (వన్డే) 2011వ సం॥న అంతర్జాతీ క్రికెట్ సమాఖ్య (ఐ.సి.సి.) నిర్వహించింది. ఇది ఫిబ్రవరి 18వ తేదీన నుండి ఏప్రిల్ 2వ తేది వరకు జరిగింది. ఈ టోర్నమెంట్‌ను, భారత్, శ్రీలంక, బంగ్లాదేశ్‌లు సంయుక్తంగా నిర్వహించాయి. దీనిలో 14 దేశాలు పాల్గొన్నాయి. ముంబాయిలోని వాఖేడే స్టేడియంలో భరత్, శ్రీలంకల మధ్య జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో భారత్ విజేతగా నిలిచింది. ఈ టోర్నమెంట్‌లో యువరాజ్ సింగ్ మ్యాన్ ఆఫ్ ది సిరిస్‌గాఎంపికయ్యాడు.

1. 2011 ప్రపంచకప్ క్రికెట్ టోర్నమెంట్‌ను ఏయే దేశాలు నిర్వహించాయి?
2. నీకు నచ్చిన క్రికెట్ క్రీడా కారుడెవరు? ఎందుకు?
3. ఫైనల్ మ్యాచ్ ఎక్కడ జరిగింది? అందులో విజేత ఎవరు?
4. మీకు తెలిసిన ఆటల పేర్లు రాయండి. అందులో మీ కిష్టమైన ఆట ఏది?
5. పై టోర్నమెంట్‌లో మ్యాన్ ఆఫ్ ది సిరిస్‌గా ఎవరు ఎంపికయ్యారు?

అ) క్రింది పేరాను చదివి తప్పులను గుర్తించి, వాటిని సరిచేసి పేరాను తిరిగి రాయండి. 5 మార్కులు

మన సాతంత్ర్యానికి గుర్తు అయిన జెడాను ఎగరేయాలి. ఇది ఎందరో వీరుల పాణలను లెక్క చేయకుండా పొరాడి సాధించినది. దీన్ని చూసినప్పుడు మన దేశీయులకు కొత్త ఉతాహం పుడుతుంది. ఇది భరత దేశమంతటా కనిపించాలి.

ఇ) క్రింది పద్యాన్ని చదివి, భావాన్ని సొంతమాటల్లో రాయండి. 5 మార్కులు

పరహితము లేని సంపద
ధరనెవ్వడు గూర్చినేని దకరికపోవున్
మురి పెంబున జూంటీగలు
మరి కుడువక గూర్చు తేనె మార్గము సుమతీ!

III. స్వీయ రచన (30 మార్కులు)

అ) క్రింది వ్యాసరూప ప్రశ్నలలో ఏదైనా రెండింటికి సమాధానాలు రాయండి. 2×10 = 20 మా.

1) కులం కన్న గుణం ముఖ్యం అన్న దాన్ని సమర్థించడానికి కారణాలు రాయండి?
2) ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ఎలాంటి సేవలు అవసరమవుతాయి?
3) హెలెన్ వ్యక్తిత్వాన్ని గురించి పదివాక్యాలు రాయండి?

ఆ) క్రింది లఘు ప్రశ్నలలో ఏవైనా ఐదింటికి సమాధానాలు రాయండి. 5× 2 = 10 మా.

1. ఎక్కువ భాషలు నేర్చుకోవడం వల్ల మనకు కలిగే లాభం ఏమిటి?
2. కీర్తిని గడించాలంటే ఏం చేయాలి? చరిత్రలో కీర్తిని గడించిన వ్యక్తుల పేర్లు వ్రాయండి?
3. గుడి గంటలు నిరంతరం మోగాలంటే ప్రజలు ఎలా మారాలి?
4. జారిన గుండె కథలో ముసలి తండ్రి తన కొడుకులు, కూతురిని గురించి ఏం చెప్పాడు?
5. ఏ పనిలో నైనా విజయం సాధించాలంటే ఏం చేయాలి?
6. పూలను ఏ అవసరాలకు, ఏయే సందర్భాలలో ఉపయోగిస్తారు?

IV. సృజనాత్మకత ( 20 మార్కులు)

క్రింది వాటిలో ఏవైన రెండింటికి సమాధానాలు రాయండి. 2×10 = 20

1. మీ గ్రామంలో ఉన్న త్రాగునీటి సమస్యను గురించి గ్రామ సర్పంచ్/ సంబంధిత అధికారికి లేఖ రాయండి?
2. మణిపూసలు పాఠంలోని పద్యాల ఆధారంగా నీతి వాక్యాలు రాయండి?
3. మేము సైతం పాఠంలో లింగమ్మ తాతయ్యకు రాసిన ఉత్తరం ఆధారంగా సంభాషణ రాయండి?

V. పదజాలం/ వ్యాకరణాంశాలు (20 మార్కులు)

అ) పదజాలం (10 మార్కులు)

అ) క్రింది పదాలకు అర్థాలు రాసి వాటితో సొంతవాక్యాలు రాయండి.

1. పతాకం :
2. వసుధ :

ఆ) క్రింది ప్రకృతి పదాలకు వికృతి పదాలతో జతపరచండి.

| | | |
|---|---|---|
| 1. కీర్తి | ( ) | ఎ) సత్తి |
| 2. భాష | ( ) | బి) కీరితి |
| 3. శక్తి | ( ) | సి) బాస |

ఇ) క్రింది వాక్యాలను వ్యతిరేక వాక్యాలుగా మార్చి రాయండి?

1. కష్టపడితే దేనినైనా సాధించలేము.

2. బాగా చదివితే మార్కులు రావు

3. వర్షాలు పడినందుకు రైతులు భాధపడ్డారు.

ఈ) క్రింది పదాలకు సమానార్థక పదాలను రాయండి?

1. కుసుమం -------- -------------
2. వసుధ -------- -------------

వ్యాకరణాంశాలు (10 మార్కులు)

1. సోమనాద్రి అడవికి వెళ్ళాడు (గీత గీచిన పదం ఏ భాష భాగం)

2. ఒకప్పుడు (ఈ పదాన్ని విడదీసి సంధి పేరు రాయండి)

3. ప్రతి + ఉత్తరం (కలిపి రాయండి)

4. కష్టపడి చదివితే ఫలితం తప్పక ఉంటుంది. (పరుషాలను గుర్తించి రాయండి)

5. విక్రమార్కుడు నదికి వెళ్ళాడు. విక్రమార్కుడు స్నానం చేశాడు ( ఈవాక్యాలను కలిపి ఒకే వాక్యంగా రాయండి)

క్రింది వాటిని జతపరచండి.

| | | |
|---|---|---|
| అ) నామవాచకం | (   ) | చదివాను |
| ఆ) క్రియ | (   ) | ఎర్రని |
| ఇ) విశేషణం | (   ) | హైదరాబాదు |

క్రింది పదాలను అడిగిన విధంగా రాయండి.

1. తల్లిదండ్రులు (విగ్రహ వాక్యంగా రాయండి.)

2. రెండు నెలలు ( సమాసం పేరు రాయండి)